(6)

# సుడిగాలిలోని దీపం

రచన:
శ్రీమతి ఆర్. వసంత

ఆ రోజు ఆదివారము. ఆఫీసులకు సెలవు. ఒకొక్కరు తమ భార్యా పిల్లలతో సరదాగా. సంతోషంగా యింట్లో గడిపే రోజు.

విదేశాలలో పనిచేసేవారు సెలవు రోజుల్లో వారి వారి యింటి యందు వుంటూ భార్యా పిల్లలతో ఆడుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూ యింటిలో గడిపేవారు. ఆ రోజు సాయంకాలము ఏ సినిమాకో, బీచ్‌లకో, పిల్లలను తీసుక వెళ్ళి సంతోషంగా గడుపుతారు.

ఆ రోజు సెలవు కావడంవలన రాధాదేవి స్నానంచేసి 10 గం॥కు ముస్తాబై హాలు సోఫాలో కూర్చొని, ఆ రోజు వచ్చిన దినపత్రికలను చూస్తూ వుండసాగింది. కాలము ఎవరికోసమూ ఆగదు ఎవరు ఎలా వున్ననూ, కాలము గడిచిపోతుంది. దాన్ని ఆపేశక్తి ఎవరికి లేదు.

ఉదయం 11 గం॥లు కావస్తుంది. యింతలో పని మనిషి సీతాలు వచ్చి "అమ్మగారు! మా దూరపు బంధువు గాంధీనగరులో వున్నారమ్మ! మీరు అనుమతిస్తే చూసి సాయంత్రంలోగా వస్తాను" అని అన్నది.

రాధాదేవి చదువుతున్న పేపరు మడుస్తూ "అలాగే త్వరగా వచ్చేసెయ్యి" అని అన్నది.

అలాగేనమ్మ వస్తాను. అని చెప్పి వెళ్ళసాగింది.

* * *

రాధాదేవి సోఫాలో కూర్చొని బాధగా మనస్సులోనే "సీతాలుకు బంధువు అయినా వున్నారు. మంచి చెడులు చూడటానికి, కష్టం వస్తే చెప్పుడాకోనికి అయినా, నాకు .... నాకు ఎవరున్నారు. నా బాధలు ఎవరితో చెప్పుకోను. నా బాధలు ఎవరు వింటారు? ఒక్క రవి బావ తప్ప.

హే భగవాన్! నాలాంటి అభాగ్యులను ఎందులకు పుట్టిస్తావు? వారిని కన్నీళ్ళతోనే బాధపడమని ఎందు కాసిస్తావు. వద్దు వద్దు యికనైనా నాలాంటి వార్లను పుట్టించ వద్దు తండ్రీ అని పరి పరి విధాలుగా ఆలోచిస్తూ అలాగే వుండిపోయింది. అలా ఎంతసేపు వున్నదో తనకే తెలియదు.

"అమ్మా రాధ! రాధ! అని ఎవరో గట్టిగా అరుస్తూ వుంటే యీలోకానికి వచ్చి రాధాదేవి చూసింది. ఎదురుగా రాఘవరావు, అతని భార్యను చూచి "మీరా! ఎంతసేపు అయింది? మీరు వచ్చి. కూర్చోండి" అని లేచి ప్రశ్నల వర్షం కురిపిస్తూ వారిని సోఫాలో కూర్చోబెట్టింది. వారిద్దరికి స్వయంగా తానే కాఫి తీసుకవచ్చి యిచ్చింది.

రాఘవరావు అతని భార్య జానకి మరి ఒక సోఫాలో కూర్చున్నారు. శారధాదేవి వారికి ఏదురుగా వుండి మరొక సోఫాలో కూర్చొని కాఫి త్రాగి కాళీ కప్పులు టేబుల్ మీద వుంచారు. "మేము వచ్చి మూడు నిముషాలు అయింది. ఏదో పరధ్యానంగా వుంటూ వుంటే ఆలా పిలిచానమ్మా" అని రాధకు సమాధానం చెప్పి "ఈమె నా భార్య జానకి; రాధను చూడాలని అంటే తీసుకవచ్చాను. ఏమి అనుకోపోతే ఒకటి చెప్తాను" అని సందేహించాడు.

"చెప్పండి" అన్నది రాధ.

నేను నీకు తండ్రి లాంటి వాడినమ్మ, నీ జీవితంలో ఏదో పోగొట్టుకొన్న ఆడదానిలాగా కనబడుతూ వుంటావు. నాకు యిద్దరు ఆడపిల్లలతో, నీవూ నా కూతురులాగ భావిస్తున్నాను. అంటూవుండగా—

జానకి "అమ్మా రాధ! సాటి మానవులకు సహాయం చేయడం మానవుల ముఖ్య ధర్మం. ఆలా అదే విన్ను చూడాలని, నీ కష్టాలలో మేము పాలు పంచుకోవాలని, యిక్కడకు వచ్చానమ్మ "నీ మనస్సులోని బాధ, ఆవేదన మేము తెలుసుకోవాలని నా కోరిక" అన్నది.

ఆ మాటలకు రాధాదేవి పిన్నిగారు! మీరు; నాకన్న తండ్రికన్న ఎక్కువ అభిమానంచూపే బాబాయిగారు. వుండగా నాకు ఏనుగంత ధైర్యం బలం వచ్చింది. అయినా నా బాధలు కష్టాలు మనసు గల దేవతకు తెలుపాలని, నా బరువును బాధ్యతలు వారిపై మోపాలని నా ఆశకాదు.

అయినా మీరు అంతగా అడుగుతున్నారు కాబట్టి చెప్తాను. బాబాయి! నేను ఒక గొప్ప యింటి కుటుంబములో పుట్టాను. మహారాణి లాగ కాలు భూమిమీద పెట్టకుండా పెరిగాను.

అని తన పెండ్లిదాకా జరిగిన సంగతులను వివరంగా ఒక్కటి వదలకుండా చెప్పసాగింది.

ఆ మాటలు శ్రద్దాగా విని ఆ దంపతులిద్దరు రెండు నిముషాలు ఆలాగే బొమ్మలాగ వుండిపోయారు.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి

**ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో**

**లోధ్ర**

★

**గర్భపోషణకు సుఖ ప్రసవమునకు**

**గర్భరక్షక**

★

**వేవిళ్ళకు, మలబద్ధకమునకు**

**మాదీఫల రసాయనం**

★

**ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి**

**సౌభాగ్యశొంఠి**

★

**కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,**

**మద్రాసు - 600 0014.**

ఏజెంట్లు:

**సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)**

విజయవాడ - సికిందరాబాద్.

రాధాదేవికి పొంగివస్తున్న దుఃఖాన్ని వారికి చూపించకుండా మరల "జీవితంలో ఎన్నో ఆశలు ప్రతి ఆడదానికి వుంటుంది. తనకు రాబోయే భర్త ఎలా ఎలాగో వుండాలని. తన్ను ప్రేమించేవాడుగా వుండాలని, అతని హృదయంలో తనకు తప్ప ఎవరికి చోటులేదని" ఎన్నో ఆశలు కంటారు.

అని తలను సోఫాపైన ఆనించి కన్నీరు కారుస్తూ వారికి తెలియ నీయకుండా బంగారు పంజరంలోని చిలుకలాగ మహా వైభవంగా బ్రతికిన నన్ను, నా ఆశలకు మారుగా నా తండ్రి నేను కోరుకొన్నవారికి పెండ్లి చేయకుండా, వారి యిష్ట ప్రకారం, డబ్బు, చదువు, పలుకుబడి వున్న వేరొకనికి పెండ్లి చేశాడు.

నాకు ప్రేమ అంటేనే తెలియదు. ఆ మాట అంటేనూ సహించను. ఎందుకో.... ఎందుకో.... రవిబావతో నా మనసు పీడని ముడిలాగ పెనవేసుక పోయింది. నా బావను నా మనసునుండి తీసివేద్దామంటేనూ ఏమి చేయలేక పోతున్నాను. ప్రేమ ఒకరితో, పెండ్లి మరొకరితో జరిగి నా జీవితమే నాశనమై, పెద్దల పట్టుదలకు, బలి అయిపోయింది: అని చెప్పలేకపోయింది.

రాధ ఏడుస్తూ చెప్పలేకవుంటే జానకి కంట్లోను గిర్రున నీరు తిరిగి బొట బొట వ్రాలసాగింది. కన్నీళ్ళు తుడుచుకొంటూ "విధి విచిత్రం. ఎవరికి ఎవరు అని భగవంతుడు ఏనాడో వ్రాసి వుంచుతాడమ్మా!" నీవే మనసును కుదుటపరచుకొని కాలం అనే సముద్రాన్ని యీదుకొంటూ, అంతా మరచి పోవాలి. ఎందుకంటే జరిగిన దానిని గురించి విచారించినంత మాత్రాన ఫలిస్తుందా?

"బంగారులాంటి నీ జీవితాన్ని నాశనం చేసుకుంటే నష్టపడేది ఆడవాళ్ళేనమ్మ" అని మరికొన్ని హితవు చెప్పసాగింది.

ఆ మాటలువిని రాధ కన్నీళ్ళు తుడుచుకొని ఆ దంపతుల వైపు బాధగా చూస్తూ పిన్ని! మీరు చెప్పినట్లు నడచుకోవాలని ఎంతగానో ప్రయత్నించాను. యీ పెండ్లివలన, నాకు భర్తగా వచ్చిన గోపాల్‌గారిని నేను ఆశగా చూశాను.

కాని వారి నడవడిక, అలవాట్లు ఏమినాకు నచ్చలేదు. నాకు అసహ్యంగా వుంటేను, వారికోసం అన్నిటిని సహించి వూరుకొంటూ వచ్చాను. వారికి చెప్పే అంతటి దాననుకాదు. అతను తానో ఫారిన్‌లో చదివినట్లు, యిండియాలో వుండే స్త్రీలు తక్కువ వారని, వారిని నీచంగా మాట్లాడుతూ. నన్నుకూడా తక్కువుగా మాట్లాడసాగారు.

ఉదయం ఆఫీసుకు 8 గం॥కు వెళితే ఏ రాత్రి 12 గం॥కో, 1 గంటలకో, ఫ్రెండ్స్‌తో కలిపి బాగుగా త్రాగి వచ్చి పడుకొనేవారు. (ఇంకా వుంది)